# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

# విశాఖపట్నం కేంద్రం

# జాతీయ వార్తలు

తేదీ: 22-05-2025 సమయం : రాత్రి 8 గం. 30 ని. లు

## ముఖ్యాంశాలు

- గాలంట్రీ అవార్డుల ప్రధానోత్సం ఈరోజు న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగింది.
- ఆదునీకరించిన 103 అమృత్ భారత్ రైల్వే స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ప్రారంభించారు.
- ఆపరేషన్ సిందూర్ సమయంలో కాల్పులు విరమణ కి సంబందించి భారత్ పాకిస్తాన్ ల మధ్య నేరుగా చర్చలు జరిగాయని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ పునరుద్ఘాటించారు.
- పాకిస్తాన్‌కు గతంలో అందించిన జాబితాలోని ఉగ్రవాదులను భారత్ కు అప్పగించడంపై చర్చించెందుకు సిద్దంగా ఉన్నామని విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు.

=======================

గ్యాలంట్రీ అవార్డుల ప్రధానోత్సం ఈరోజు న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగింది. డిఫెన్స్ ఇన్విస్టిమెంట్స్ ఈవెంట్ 2025 మొదటి దశలో బాగంగా భారత సాయుధ దళాలు, కేంద్ర సాయుధ పోలీసు దళాలు, రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల పోలీసు సిబ్బందికి ఈ అవార్డులు లభించాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆరుగురికి కీర్తి చక్ర, 33 మందికి శౌర్య చక్ర అవార్డులను ప్రదానం చేశారు. విధి నిర్వహణలో అసమానమైన ధైర్యసాహసాలు చూపిన సిబ్బందిని శౌర్య పురస్కారాలతో సత్కరించారు. ఈ అవార్డుల ప్రధనోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఇతర కేంద్ర మంత్రులతో సహ్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

=======================

అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా దేశ వ్యాప్తంగా అత్యాధునికంగా తీర్చిదిద్దిన 103 అమృత్ భారత్ రైల్వే స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజస్థాన్ లోని బికనీర్ నుంచి ఈరోజు దృశ్యమాధ్యమ విధానంలో ప్రారంభించారు. ఆదే విధంగా రాజస్థాన్ లోని 26 వేల కోట్ల రూపాయల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి జాతికి అంకితం చేశారు. గత 11 సంవత్సరాలలో దేశంలో ఆధునిక మౌలిక సదుపాయాలను సృష్టించడంపై దృష్టి సారించామని ఈ సందర్భంగా

పేర్కొన్నారు. అమృత్ భారత్, నమో భారత్, వందే భారత్ రైళ్లు దేశ పురోగతికి నిదర్శనమన్నారు. దేశంలోని మొత్తం 1,300 రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ స్టేషన్లుగా తిరిగి అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రధానమంత్రి వివరిస్తూ ...

(వాయిస్ 30 సెకన్లు)

అదేవిధంగా ఆపరేషన్ సిందూర్ ని విజయవంతం చేసినందుకు భారత సాయుధ దళాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రశంసించారు. త్రివిధ దళాల శౌర్యం పాకిస్తాన్‌ను మోకరిల్లేలా చేసిందనన్నారు. భారతదేశంలో ఇక ఏ ఉగ్రదాడి జరిగినా దానికి పాకిస్తానే మూల్యం చెల్లించుకోవలసి ఉంటుందని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. భారత్ పై పాకిస్తాన్ ఎప్పుడూ ప్రత్యక్ష యుద్ధంలో గెలవలేదని, అందుకే మన దేశంపై పోరాడటానికి ఉగ్రవాదాన్ని ఆయుధంగా మార్చుకుందని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి పాకిస్తాన్ నిరంతరం ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రసంగిస్తూ...

(వాయిస్ 28 సెకన్లు)

========================

జనతాదళ్ (యునైటెడ్) పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యులు సంజయ్ కుమార్ ఝా నేతృత్వంలోని అఖిల పక్ష ప్రతినిధి బృందం ఈరోజు టోక్యోలోని జపాన్ వర్గాలతో సంభాషించి, ఉగ్రవాదంపై భారతదేశం యొక్క జీరో టాలరెన్స్ విధానం గురించి వారికి వివరించింది. ఐదు దేశాల పర్యటనలో భాగంగా తొలి విడతలో టోక్యో నగరానికి  చేరుకున్న ప్రతినిధి బృందం, ఉగ్రవాదంతో సహా ప్రాంతీయ భద్రతా సవాళ్లను చర్చించింది. ఈ సమావేశంలో పాల్గొన్న జపాన్ ప్రతినిధులు భారతదేశం చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపారు.

మరోవైపు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి ఈరోజు జపాన్‌లోని టోక్యో నగరంలో ఆ దేశ విదేశాంగ సహాయ మంత్రి తకేహిరో ఫనకోషిని కలిశారు. జీరో టాలరెన్స్ విధానంమే ఉగ్రవాదంపై భారతదేశ వైఖరి అనే సందేశాన్ని జపాన్ మంత్రికి విక్రమ్ మిశ్రీ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ చర్చల్లో బాగంగా భారత్  జపాన్ ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లే అంశాలను కూడా ప్రస్తావించారు.

విరామం

========================

ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2025ని పురస్కరించుకొని కేంద్ర వాతావరణం మంత్రిత్వ శాఖ ప్రచార కార్యక్రమాన్ని ఈరోజు ప్రారంభించింది. 'ఒకే దేశం,  ఒకే లక్ష్యం: ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేద్దాం' అనే ఇతివృత్తంతో ఈ ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఒకసారి మాత్రమే వినియోగించే ప్లాస్టిక్‌కు పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించేలా దేశవ్యాప్తంగా కార్యక్రమాలను నిర్వహించనుంది. కాగా పర్యావరణానికి అనుకూలమైన చర్యలు తీసుకోవడానికి ప్రతీ సంవత్సరం జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాణ్ని నిర్వహిస్తుంటారు.

========================

"ఆపరేషన్ సిందూర్" సమయంలో కాల్పులు విరమణకి సంబందించి భారత్ - పాకిస్తాన్ ల మధ్య నేరుగా చర్చలు జరిగాయని ఏ ఇతర పక్షం ప్రమేయం ఇందులో లేదని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ పునరుద్ఘాటించారు. ఈరోజు ఆయన ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... భారత్ పాకిస్తాన్ ల మధ్య ఘర్షణల నేపథ్యంలో అనేక దేశాలు తమతో మాట్లాడాయని, ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని సూచించాయన్నారు. అందులో భాగంగానే అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో తనతోనూ ఉపాధ్యక్షులు జెడి వాన్స్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో మాట్లాడారని ఇది చాలా సహజమని జైశంకర్ పేర్కొంటూ...

(వాయిస్ 29 సెకన్లు)

========================

పర్వతారోహరణ సాహస క్రీడల జాతీయ సంస్థ (NIMAS) కి చెందిన బృందం మౌంట్ కాంచన్ జంగాను విజయవంతంగా అధిరోహించింది. కల్నల్ రణ్‌వీర్ సింగ్ జామ్వాల్ నేతృత్వంలోఈ బృందం ప్రపంచంలోనే మూడవ ఎత్తైన పర్వతాన్ని ఈ సంవత్సరం అధిరోహించిన ఏకైక భారతీయ జట్టుగా నిలిచింది. దీంతో ఈ నెల 18న ప్రారంభమైన హర్ శిఖర్ తిరంగ ప్రచారం విజయవంతంగా ముగిసింది.

========================

దేశంలోని ప్రతిష్ఠాత్మక 23 ఐఐటీల్లో బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్-2025 పరీక్షల రెస్పాన్స్ షీట్లు ఈరోజు విడుదలయ్యాయి. ఐఐటీ కాన్పూర్ ఈ నెల 18వ తేదీన నిర్వహించిన ఈ పరీక్షల రెస్పాన్స్ షీట్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌డ్ రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీ, మొబైల్ నంబర్ ఎంటర్ చేసి రెస్పాన్స్ షీట్లు పొందొచ్చు.. ప్రాథమిక కీని మే 26న విడుదల చేయనున్నారు.

========================

పాకిస్తాన్‌కు గతంలో అందించిన జాబితాలోని ఉగ్రవాదులను భారత్ కు అప్పగించడంపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. ఈరోజు మధ్యాహ్నం న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పలు ప్రశ్నలకు సమాధానమిచ్చారు. కాశ్మీర్‌పై జరిగే ఏ ద్వైపాక్షిక చర్చ అయినా పాకిస్తాన్ చట్టవిరుద్ధంగా ఆక్రమించిన భారత భూభాగాన్ని ఖాళీ చేయడంపై మాత్రమే ఉంటుందని స్పష్టం చేశారు. పాకిస్తాన్ సీమాంతర ఉగ్రవాదానికి మద్దతును విరమించుకునే వరకు సింధు జలాల ఒప్పందం నిలుపుదలలోనే ఉంటుందని వెల్లడించారు. ఉగ్రవాదంపై పోరాడాలనే సంకల్పాన్ని భారతదేశం తెలియజేయాలను కుంటుందని, అందులో భాగంగానే ప్రపంచంలోని 33 దేశాలకు అఖిల పక్ష బృందాల ప్రతినిధులు వెళ్తున్నారని రణధీర్ జైస్వాల్ వివరిస్తూ…

(వాయిస్ 33 సెకన్లు)

========================

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో భాగంగా ఈరోజు అహ్మదాబాద్ వేదికగా లక్నో సూపర్ జెయింట్స్, గుజరాత్ టైటన్స్ జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ జరుగుతోంది. తొలుత బ్యాటింగ్ చేస్తున్న లక్నో సూపర్ జెయింట్స్ జట్టు 9 ఓవర్లు పూర్తయ్యే సరికి వికెట్ నష్టపోకుండా 72 పరుగులు చేసింది.

========================

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈరోజు నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 81,596 నష్టాల్లో ప్రారంభమై… చివరికి 644 పాయింట్ల నష్టంతో 80,952 వద్ద స్థిరపడింది.

========================

========================